# ప్రాథమిక  మత్స్య పారిశ్రామిక సహకార సంఘము లి.

## బైలాలు

## రిజిష్టరు నెం.

1) సంఘము పేరు, :-

రిజిష్టరు నెం. :-

2) చిరునామా :-

3) రిజిస్ట్రేషన్ చేయబడిన తేది :-

4) సంఘము పని ప్రారంభించిన తేది :-

5) బ్యాంకుకు అఫిలియేట్ చేయబడిన తేదీ మరియు బ్యాంకు పేరు :-

6) ఆం.ప్ర.రాష్ట్ర సహకార యూనియన్‌కు అఫిలియేట్ చేయబడిన తేది :-

7) అఫిలియేట్ చేయబడిన ఇతర సంఘాలు :-

8) సంఘ వ్యావహారిక విస్తీర్ణము :-



ప్రాథమిక  మత్స్య పారిశ్రామిక సహకార సంఘము లి.

## రిజిష్టరు నెం.

## బైలాలు

### 1. సంఘం పేరు మరియు చిరునామా :

సంఘము పేరు.................................. ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘము లిమిటెడ్  అనే పేరుతో ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం, 1964 క్రింద రిజిస్టర్ నెం.......................... తో తేది........................న రిజిస్టర్ చేయబడింది.

**దీని చిరునామా** ప్రస్తుతానికి ఈ క్రింది విధంగా వుంది.

గ్రామము........................................................మండలము..............................................

పోస్టు

...............................................జిల్లా..................................................

రాష్ట్రం **ఆంధ్రప్రదేశ్** పిన్‌కోడ్ నెం.............

**2. వ్యాపార విస్తీర్ణము :** ఈ సంఘం యొక్క వ్యాపారం లేదా కార్యకలాపాలు దిగువ సూచించిన రెవెన్యూ గ్రామాలకు పరిమితమై వుండును.

| | |
|---|---|
| 1. | 5. |
| 2. | 6. |
| 3. | 7. |
| 4. | 8. |

**గమనిక :**చేపల సేకరణ, చేపల వేలమును నిర్వహించు గ్రామములందలి జల ప్రవాహములకు మాత్రమే పరిమితమై యుండవలెను.

### 3. సంఘ ఉద్దేశ్యములు :

చెరువులు / కాలువలు మరియు మురుగు కాలువలు వంటి నీటివనరులకు ప్రభుత్వము / పంచాయతి / పురపాలక సంఘము నుండి క్రయముపొంది లేక కౌలుకు తీసుకుని మరేవిధముగానైన సేకరించి, సంఘము తరపున, సభ్యుల నిమిత్తము చేపలను పట్టుటకు

వీలుగా సభ్యులనుండి కాని, అధికారము పొందిన పెట్టుబడి సంస్థలనుండి కాని, పాలకవర్గమువారి అనుమతితో నిధులను, ఋణముల రూపములో తీసుకొనవచ్చు. అటువంటి ఋణముల ప్రయోజనము తన సభ్యులకు పరపతి సహాయమునందించుట.

## 3ఏ. సంఘము ఈ క్రింది కార్యకలాపములను నిర్వహించవచ్చు

1) సభ్యుల చేపల పరిశ్రమ అవసరాలకు, కుటుంబ అవసరాలకు, యితర అవసరాలకు కావలసిన వస్తుసామగ్రి సమిష్టి కొనుగోలుకు ఏజంటుగా వ్యవహరించుట; వారు ఉత్పత్తిచేసిన వాటిని సమిష్టిగా విక్రయించుట.

2) పనిముట్లను లేదా యంత్రములను సంఘము పరముగా సభ్యులకు అద్దె (కిరాయి) కిచ్చుట; యీ సాధనములను కొనుటకు కావలసిన నిధులను, చేపల విలువనుబట్టి ప్రోగు చేయుట;

3) చేపల పరిశ్రమలో ఆధునిక పద్ధతులనుగురించి సభ్యులకు తెలియచెప్పుట, వాటిని అనుసరించవలసినదిగా సభ్యులను ప్రోత్సహించుట మరియు ఎండు చేపలనుకొని సభ్యులకు విక్రయించుట;

4) సభ్యులలో పొదుపరితనము, స్వయం సహాయము, పరస్పర సహాయము ప్రోత్సహించుట;

5) తాము పట్టిన చేపలలో వినియోగము కాగా మిగిలిన వాటిని అమ్మవలసినదిగా సభ్యులను ప్రేరేపించుట;

6) ఈ పరిశ్రమకు సంబంధించిన తాళ్ళ అల్లిక, వలల తయారీవంటి కుటీర పరిశ్రమలను చేపట్టి నిర్వహించుట ;

7) సభ్యులు పట్టిన చేపలు క్రయ విక్రయములు చేయుట ;

8) సభ్యులు పట్టిన చేపల క్రయ విక్రయములను సంఘమునకు చేయవలయునని నిర్భందించుట;

9) అవసరమును బట్టి యితర సహకార సంస్థలలో వాటాలను తీసుకుని నిధులను పెట్టుబడి పెట్టి తన ఉద్దేశములను నెరవేర్చుకొనవచ్చు;

10) చేపల ఉత్పత్తి చేపట్టి, తాను అనుబంధమైన అపెక్స్ / ప్రాంతీయ / జిల్లాస్థాయి మత్స్య సహకార సంఘములద్వారా వాటిని సరఫరాచేయుట మరియు విక్రయించుట

## 4. సంఘ వాటాధనము :

సంఘ వాటాధనము వాటా ఒక్కంటికి రూ ......................చొప్పున ..............................మొత్తం వాటాలకు రు...................లు మొత్తము ఉండవలెను.

## 5. సభ్యత్వమునకు అర్హత :

“మత్స్య” సహకార సంఘ బైలాలో చెప్పబడిన వ్యవహారిక విస్తీర్ణములోగల జలాశయములలో చేపలుపట్ట నేర్చినవాడు, సాధారణముగా చేపలు పట్టువాడు, తాను చేపట్టిన ప్రధాన వృత్తులలో చేపలవేటకూడా ఒక ప్రధానవృత్తిగా కలవాడు, లావాదేవీలు జేయుటకర్హుడైనవాడు సంఘ సభ్యుడుగా చేర్చుకొనుటకు అర్హుడు.

ఐతే, ‘వయబిలిటి’ ప్రమాణములమేరకు, డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ / కమీషనర్ ఆఫ్ ఫిషరీస్ / ఉద్యోగరీత్యా అధికారముగల సహకార సంఘముల రిజిస్ట్రారుచే సూచింపబడినవారు, సభ్యులుగా చేర్చుకొనబడుటకు అర్హతలను కలిగియున్నయడల, 10 శాతమునకు తక్కువ కాకుండా షెడ్యూలు తెగలవారిని సభ్యులుగా చేర్చుకొనుటకు అవకాశము కల్పించబడును.

ఈ సంఘ ఆర్థికముగ వెనుకబడినవారికి ప్రత్యేకముగ ఉద్దేశింపబడినది కాబట్టి బెస్తవారికి (చేపటు పట్టువారికి) అప్పులిచ్చుచున్న మధ్యదళారీలుగా వ్యవహరించువారిని, తాకట్టుమీద బదుళ్ళుయిచ్చు వారిని, బ్యాంకింగ్ వ్యాపారము చేయువారిని, చేపలవేటకు కావలసిన అవసరములను అందచేయువారిని, చేపలు పట్టుటకు కావలసిన సాధన సంపత్తిని కలవారిని, వాటి యజమానులను, చేపలవేటలో స్వయముగా పాల్గొనక, జీవనోపాధికి యితర వృత్తులను చేసుకొనువారిని సభ్యులుగా చేర్చుకొనరాదు. కాగా, యే సభ్యుడూ సభ్యుడుగా చేరుటకు తనకు హక్కు ఉన్నట్లు భావింపరాదు.

## 5ఎ. సభ్యత్వమునకు అనర్హతలు :

ఏ వ్యక్తిగాని తనను దివాలా తీసినట్లు నిర్నయించవలసినదని న్యాయస్థానమునకు దరఖాస్తు చేసినవాడు, దివాలాకోరు, బాధ్యతలనుండి విముక్తి పొందినవాడుగా నిర్నయింపబడనివాడు మరియు నీతిబాహ్యతకు సంబంధించిన యే నేరమునకైనా శిక్షింపబడి, అటువంటి శిక్ష రద్దుకానివాడు, లేదా శిక్ష అనుభవించిన కడపటి తేదీనుండి మూడు సంవత్సరములు పూర్తికానప్పుడు, మరియు 1964 సం॥రము ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 7 ప్రకారము సభ్యత్వమునుండి తొలగింపబడిన తేదీనుండి సంవత్సరము పూర్తికానప్పుడు సభ్యుడుగా చేర్చుకొనబడుటకు లేదా సభ్యుడుగా వ్యవహరించుటకు అర్హుడుకాడు.

## 6. సభ్యత్వ దరఖాస్తు :

ఎ) సంఘములో సభ్యత్వమునకు చేయబడిన ప్రతి దరఖాస్తు, నిర్ణీత ఫారములో, సంఘ కార్యదర్శి పేర పంపబడవలెను. అట్టి దరఖాస్తు ఫారములో దరఖాస్తుదారు తాను ఇదివరకు ఏయే సంఘములలో ఏఏతేదీలలో సభ్యుడుగా చేరినదీ, ఎంతెంత వాటాధనము యిచ్చినదీ వ్రాతమూలకముగ తెల్పవలెను. సంఘమునకు దరఖాస్తుచేయునాటికి, దరఖాస్తుదారు వెనకటి సంఘములలో యేమేమి ప్రయోజనములను, ఎంతెంతవరకు పొందినది వివరముగా తెలుపవలెను. బైలా ప్రకారము సభ్యత్వమునకు అర్హతగలవారెవరికి సంఘము తగిన కారణములను చూపక సభ్యత్వమును నిరాకరించుటకు నిర్ణయించినయడల అందుకుగల కారణమును ఉదహరించవలెను. ప్రవేశమును నిరాకరించినప్పుడు ఆ నిర్ణయమును, అందుకుగల కారణములను, ఆ వ్యక్తికి నిర్ణయము తీసుకున్న తేదీనుండి 15 రోజులలోగా కాని, దరఖాస్తు తేదీనుండి 40 రోజులలోకాని, ఏది ముందు అయితే అప్పుడు, రిజిష్టరు పోస్టుద్వారా తెలియచేయవలెను. అటువంటి నిర్ణయమును దరఖాస్తుచేసిన తేదీ నుండి 60 రోజులలోగా అటువంటి దరఖాస్తుదారునకు తెలియచేయనియెడల 60 రోజుల గడువు ముగిసిన పిమ్మట అతడు సభ్యుడుగా చేర్చుకొనబడినట్లుగా భావింపబడవలెను. మరియు, కార్యదర్శి సదరు ప్రవేశమును అమలుజరుపవలెను. ఆం.ప్ర.సహకార సంఘాల చట్టము, 1964 సెక్షన్ 19 సబ్ సెక్షన్ (3) క్రింద సభ్యుడు ప్రవేశపెట్టబడినట్టిగాని సభ్యుని పేరును సంఘ కార్యదర్శి, ఆ వ్యక్తిని సభ్యునిగా చేర్చుకొనుచు చేసిన తీర్మానము తేదీనుండిగాని, సభ్యుడుగా చేర్చుకొనబడినట్లు భావింపబడిన తేదీ నుండి గాని, 30 రోజులలోగా గాని, సందర్భమునుబట్టి, ప్రవేశ పుస్తకము (అడ్మిషన్ రిజిష్టరు)లో అతని పేరును నమోదు చేయవలెను.

బి) ప్రవేశము నిరాకరించిన ఎడల నిర్ణయమును అందజేసిన తేదీ నుండి 60 రోజులలోగా ఆం.ప్ర.సహకార. సంఘముల చట్టము 7 సెక్షన్ 76 సబ్ సెక్షన్ (2) క్రింద రిజిస్ట్రారుకు అప్పీలు చేసుకొను అధికారము కలదు.

## 7. సంఘసేవలు పొందుటకు సభ్యుల అర్హత :

సంఘములో సభ్యుడుగా చేరిన నాటినుండి సంఘ బైలాల ప్రకారం సంఘం అందించే అన్ని రకాల సేవలను పొందుటకు ప్రతి సభ్యుడు అర్హత కలిగి యుండును. అయితే ఈ సంఘ ఉద్దేశ్యములకు సమానంగా ఉన్న మరో సంఘంలో ఇదివరకే సభ్యుడిగా ఉండి, ఆ సంఘం యొక్క సేవలను పొంది ఉండిన ఎడల, ఈ సంఘం నుండి సేవలను పొందడానికి రిజిష్ట్రార్ నుండి వ్రాతపూర్వకమైన అనుమతి తెస్తేతప్ప అర్హుడుకాడు.

## 8. సభ్యుల బాధ్యత :

సంఘ సభ్యుడు సంఘములో, తాను చెల్లించిన వాటాధనము ప్రాప్తికి పూచీ వహించియుండును.

## 8ఎ. సభ్యుని గరిష్ట వాటాల పరిమితి :

ప్రతి సభ్యుడు కనీసము ఒక పూర్తి షేరునైనా తీసుకొనవలెను. ఏ సభ్యుడు కూడా సంఘ మూలధనములో పది శాతానికి మించి వాటాలను కలిగి వుండరాదు. వాటాల కొనుగోలు సమయంలో నిర్ణీత ప్రవేశ రుసుమును చెల్లించవలెను. అదే విధంగా వాటాల బదలాయింపు సమయంలో కూడా నిర్దేశించిన ప్రకారము ప్రవేశ రుసుమును చెల్లించవలెను.

## 9. షేర్ సర్టిఫికెట్ :

ఎ) సంఘములో ప్రతి సభ్యుడు తాను తీసుకున్న షేర్ల విలువను పూర్తిగా చెల్లించివేసిన తరువాత షేరు సర్టిఫికెటును అధ్యక్షుడు, కార్యదర్శి సంతకములుచేసి ఆ విధముగా చెల్లించిన ప్రతి సభ్యునకు యివ్వవలెను.

బి) షేరు సర్టిఫికెటు పోయినప్పుడు కాని, శిథిలమైపోయినప్పుడు కాని, పాలకవర్గమువారు తమకు అవసరమని తోచిన ప్రకారము వివరములను

ప్రకటించిన దరిమిలా, సర్టిఫికెటు నకలును జారీచేయవచ్చు. అభ్యంతరమేదైన చెప్పబడినయడల పాలకవర్గమువారు దానిని పరిశీలించి తీసుకున్న నిర్ణయము తుది నిర్ణయముగా పరిగణింపబడవలెను. ఏ సర్టిఫికెట్ అయినా నలిగిపోయి లేక చెడిపోయిన యడల ఆ నలిగిపోయిన లేక చెడిపోయిన సర్టిఫికెటును సంఘమునకు స్వాధీనపరచినమీదట దానిని రద్దుచేసి, దాని స్థానే మరొక నకలు సర్టిఫికెటును జారీ చేయవలసినదిగా ఆజ్ఞాపించవచ్చు. ఈ బైలా ప్రకారము ఇవ్వబడు ప్రతినకలు సర్టిఫికెటకు రుసుము క్రింద నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించవలెను.

## 10. సభ్యుని యొక్క వాటాలను లేక హక్కులను బదిలీచేయుట :

**1 ఏ సభ్యుడూ**

ఎ) ఒక సహకార సంవత్సర కాలమునకు తక్కువ కాకుండా సంఘములో సభ్యత్వం కలిగి యుండిననే తప్ప వాటాధనము లేదా మరే యితర హక్కును.

బి) సంఘ సభ్యులకు తప్ప లేదా పాలకవర్గము ప్రవేశమిచ్చిన సంఘ సభ్యునికితప్ప తన షేర్లను లేదా ఇతర హక్కును బదలాయించకూడదు.

**గమనిక :** ఏ సందర్భంలో కూడా పాలకవర్గమువారు అనుమతిస్తేనే తప్ప షేర్ల బదలాయింపు ఆచరణయోగ్యము కానేరదు.

**2) సభ్యుడు చేసిన షేర్ల బదలాయింపు**

ఎ) సభ్యుడు ఒక సహకార సంవత్సరముపాటు తన పేరుమీద సంఘములో కలిగియున్నప్పుడు.

బి) పాలకవర్గమువారు ప్రవేశపెట్టుకున్న సభ్యునికి లేక సభ్యుల పేర బదలాయింపు చేసుకున్నప్పుడు.

సి) బదలాయింపు పొందినవారు పేర్లు, షేరు బదలాయింపు రిజిష్టరులో నమోదు చేయబడినప్పుడు తప్ప షేర్ల బదలాయింపు చెల్లనేరదు.

**గమనిక :** బదలాయింపబడిన ప్రతి షేరు సర్టిఫికెటు వెనక పేజీలో వ్రాసిన వ్రాతక్రింద సెక్రటరీ గాని, పాలకవర్గమువారు సూచించిన వేరొక అధికారి లేక అధికార్లుగాని సంతకము చేయవలెను.

3) వ్యాపార విస్తీర్ణపు హద్దులకు బయటకు తన నివాసమును మార్చుకొనుటవలనకాని మరేయితర కారణమువలనకాని, సభ్యులు సభ్యత్వ అర్హతను కోల్పోయిన యడల సంఘము అతని పేరును సభ్యత్వ జాబితానుండి తొలగించి అతనికి రావలసిన మొత్తములను అనగా, అతడు చెల్లించిన వాటా ధనమును, దానిపై ప్రకటింపబడి ఉండే డివిడెండును, తగిన వ్యవధిలో, యిచ్చివేయవలెను, ఇచ్చుటకు పూర్వము అతనివల్ల సంఘమునకు అప్పుదారుగాకాని, జామీనుదారుగా కాని రావలసిన మొత్తములను మినహాయించుకొనవలెను. అయితే సభ్యుడుగా చేర్చుకోబడిన తేదీనుండి రెండు సంవత్సరములు నిండిన తరువాత కాని షేరుధనము యివ్వబడకూడదు.

## 11. సభ్యుడు తన వాటాధనమును వాపసు తీసుకొనుట :-

1) ఏ సభ్యుడైనా తాను సంఘంలో చేరిన నాటినుండి ఒక సంవత్సరంలోపు తన వాటాధనమును వాపసు తీసుకొనుటకు గాని, సభ్యత్వ విరమణ కొరకు రాజీనామా చేయుటకు గాని అనుమతించబడదు. నిర్ణీత గడువు ముగిసిన పిదప పాలకవర్గం అనుమతితో సభ్యుడు తన వాటాధనమును వాపసు తీసుకోవడం గాని లేదా రాజీనామా చేయడంగాని చేయవచ్చును. అయితే అతను సంఘమునకు అప్పు రూపంలో గాని లేదా ఇతర రూపంలోగాని బాకీ పడి ఉండకూడదు. ఒకసారి వాటాధనమును వాపసు తీసుకున్నప్పుడు తిరిగి ఒక సంవత్సరం గడిచేంతవరకు సభ్యత్వమునకు అర్హుడుకాదు.

2) తన అప్పులను పూర్తిగా చెల్లించడంతోపాటు ఇతరుల అప్పులకు హామీగా లేని సభ్యుడు రాజీనామా చేయాలనుకుంటే తన రాజీనామా పత్రమును రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సంఘమునకు పంపవలెను. అయితే పాలకవర్గం ఆమోదించి తేదీనుండి మాత్రమే ఆ రాజీనామా అమలులోనికి వచ్చును.

3) రాజీనామా చేసిన సభ్యునికి సంబంధించిన వాటాధనమును మరియు ప్రకటించబడిన డెవిడెండ్‌ను చెల్లించవలెను. అయితే అతని నుండి సంఘానికి రావలసిన మొత్తమేదైనా యున్న ఎడల మినహాయించుకొని మిగిలిన మొత్తాన్ని మాత్రమే చెల్లించవలెను.

4) ఏ సంవత్సరంలోనైనా వాపసు చేసే వాటాధనం మొత్తం గత సంవత్సరపు

మార్చి 31 తేదీన సంఘంలో ఉన్న మొత్తం వాటాధనంలో పదింట ఒక వంతుకు మించి ఉండరాదు.

5) సంఘ వ్యవహారిక విస్తీర్ణం నుండి సభ్యుడు తన నివాసమును బయటకు మార్చుట వలనగాని, మరే ఇతర కారణములవల్ల గాని సభ్యత్వం అర్హత కోల్పోయిన ఎడల పాలక వర్గం అతని పేరును సభ్యుల పట్టిక నుండి తొలగించి, అతనికి రావలసిన వాటాధనం, ప్రకటింపబడిన డివిడెండ్‌ను ఇచ్చివేయవలెను. అయితే ఆ విధంగా ఇచ్చివేయుటకు ముందే బాకీదారుగా గాని, జామీనుదారుగా గాని అతని నుండి అసలు రూపంలో గాని లేదా వడ్డీరూపంలో గాని ఎదైని మొత్తం సంఘానికి రావలసి ఉంటే ఆ మొత్తాన్ని మినహాయించుకొనవలెను.

## (బి) అనర్హుడైన సభ్యున్ని తొలగించుట :-

ఎవరైనా వ్యక్తి సభ్యత్వ అర్హతలు లేకున్నా లేదా అనర్హతలు కలిగి ఉన్నా సంఘంలో సభ్యత్వం పొంది, కొనసాగుచుండిన ఎడల అతనిని మహాజన సభ తనంత తానుగా గాని లేక సంఘం యొక్క ఎవరేని సభ్యుడు లేదా ఫైనాన్సింగ్ బ్యాంక్ అభ్యర్థనపై గాని తొలగించవలెను.

అయితే ఆ సభ్యుడిపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇచ్చుటకు అతనికి అవకాశం ఇచ్చిననే తప్ప అతనిని తొలగించారు. సభ్యున్ని తొలగిస్తూ చేసిన తార్మానపు ప్రతిని సదరు వ్యక్తికి అందజేసిన పిదపనే అతడు ఆ సంఘ సభ్యత్వం నుండి విరమించినట్లు భావించాలి.

## 12. నామ నిర్దేశము (నామినీ)

ఎ) సంఘ సభ్యుడు తాను ఒకవేళ మరణిస్తే, తన తదనంతరం తనకు రావలసిన వాటాధనం, వడ్డీ తదితర మొత్తాలు ఎవరికి సంక్రమించాలో ఉదహరిస్తూ ఫారం 'ఐ' లో నిర్దేశించిన ప్రకారం ఒకరిని గాని లేదా అంతకన్నా ఎక్కువ మందిని గాని నామినిగా నియమించవచ్చు అయితే నామినీల సంఖ్య సంఘంలో సభ్యుడు కలిగి ఉన్న వాటాలకన్నా అధికంగా ఉండరాదు. తన జీవితకాలంలో ఆ నామినేషన్‌ను సవరించవచ్చు లేదా పూర్తిగా రద్దుచేయవచ్చు. నామినేషన్ ఏర్పాటు, సవరణ, రద్దు విషయంలో సదరు పత్రంపై ఇద్దరు సాక్షుల సమక్షంలో సభ్యుడు సంతకం చేసి ఉండడమేగాక నామినేషన్ కొరకు కేటాయించబడిన పుస్తకంలో రికార్డు కాబడి ఉంటేనే చెల్లుబాటు అవుతాయి.

బి) సభ్యుడు నామినీని నియామకం చేసి ఉండని ఎడల అతని మరణానంతరం సంఘం నిబంధనల ననుసరించి పాలకవర్గం వారసున్ని నిర్ణయించి అతనికి ి మరణించిన సభ్యునికి చెందిన వాటాధనం, ఇతర మొత్తాలను చెల్లించవలెను. అయితే ఈ విధంగా చెల్లించే ముందు కనీసం ఇద్దరు సభ్యుల నుండి సదరు చెల్లింపు మేరకు జామీను తీసుకొనవలెను.

## 13. గత సభ్యుని బాధ్యత :-

ఎ) సభ్యుడు రాజీనామా ద్వారా సభ్యత్వం నుండి విరమించుకోవడం, లేదా అనర్హతలు కలిగి ఉన్న కారణంగా సభ్యత్వం నుండి బహిష్కరించడం, లేదా సభ్యుడు మరణించడం వల్ల ఒక సభ్యుని సభ్యత్వం ముగిసిపోతుంది. అయినప్పటికి ఆ సభ్యుల బాధ్యత మాత్రం ముగిసిపోదు. సభ్యత్వం నుండి విరమించుకున్న నాటి నుండి రెండు సంవత్సరాల కాలపరిమితి ముగిసేవరకు సంఘ రుణములకు అతని బాధ్యత కొనసాగుతుంది. అలాగే మరణించిన సభ్యుని ఎస్టేట్ యొక్క బాధ్యత సభ్యుడు మరణించిన నాటి నుండి రెండు సంవత్సరాల కాలపరిమితి వరకు కొనసాగును.

బి) పైన చెప్పబడిన దానితో నిమిత్తం లేకుండా ఆం.ప్ర. సహకార సంఘాల చట్టం, 1964లోని 64వ సెక్షన్ ప్రకారం సంఘాన్ని మూసివేయాలని ఉత్తర్వులు జారీ అయిన సందర్భంలో అట్టి ఉత్తర్వుల జారీ రెండు సంవత్సరాలలోపు సభ్యత్వం నుండి విరమించుకున్న గత సభ్యుని బాధ్యత లేదా మరణించిన సభ్యుని యొక్క ఎస్టేట్ బాధ్యత లిక్విడేషన్ ప్రక్రియ పూర్తియగునంతవరకు కొనసాగును. అయితే ఆ బాధ్యత సందర్భాన్ని బట్టి సభ్యత్వం నుండి విరమించుకున్న నాటికి లేదా సభ్యుడు మరణించిన నాటికి ఉన్న సంఘపు రుణములకు మాత్రమే పరిమితమై ఉండును.

## 14 మరణించిన లేదా గత సభ్యుని బాధ్యత :

ఎ) సంఘము తీర్చవలసిన బాకీలకు, మాజీ సభ్యుడు................ సంవత్సరములు పూచీపడియుండును. షేరు లేక షేర్లను బదలాయించిన సభ్యుని పూచి 11

సంవత్సరములవరకు ఉండును. సభ్యుడు చనిపోవు తేదీనాటికి, సంఘము చెల్లించవసిన బాకీలకు, అతడు చనిపోయిన తరువాత రెండు సంవత్సరముల వరకు అతని ఆస్తులు పూచీ పడియుండును.

బి) ఈ బైలాలో యేమి చెప్పబడినప్పటికి దానితో నిమిత్తము లేకుండా సెక్షన్ 64 ప్రకారము, సంఘమును ఎత్తివేసినప్పుడు, వెనకటి సభ్యుని యొక్క పూచీ, సంఘమును ఎత్తివేయుచు ఉత్తరువులు జారీచేయుటకు ముందు రెండు సంవత్సరములకు లోపుగా చనిపోయిన సభ్యుని ఆస్తి పూచీ, సంఘము ఎత్తివేత కార్యక్రమము పూర్తి అగువరకు ఉండును. కాని, అటువంటి పూచి, సభ్యత్వము పోయిన తేదీనాడున్న సంఘ ఋణాలకు, సభ్యుడు చనిపోవు తేదీ నాటికి నిలచియున్న సంఘ ఋణాలకు మాత్రమే ఆయా సందర్భమునుబట్టి పరిమితమై యుండును.

## 15. సభ్యుని బహిష్కరణ :

1) సంఘ తాలూకు ఏ సభ్యుడైనా సంఘ ప్రయోజనములకు వ్యతిరేకముగ వ్యవహరించిన యడల, మహాజనసభ సర్వసభ్య సమావేశమునకు హాజరైన సభ్యులు, సదరు సభ్యుని సంఘ సభ్యత్వమునుండి తీర్మానముద్వారా తొలగించుటకు అర్హత కలిగియున్నది.

2) ఐతే తీర్మానమును రిజిస్ట్రారు ఆమోదించువరకు పై (1) క్లాజు ననుసరించి యే సభ్యుడూ తొలగింపబడకూడదు.

## 16. సంఘ నిధులు :

సంఘం సాధారణంగా ఈ క్రింద పద్ధతులలో నిధులను సేకరించవచ్చును.

1) సభ్యుల నుండి వాటాధనం మరియు త్రిఫ్ట్ డిపాజిట్లు
2) ప్రవేశరుసుము మరియు బదిలీ రుసుము
3) డిపాజిట్లు
4) ప్రభుత్వం నుండి వాటాధనం
5) ప్రభుత్వ రుణములు
6) రిజిస్ట్రార్ అనుమతితో ఇతర సంస్థల నుండి అప్పులు
7) విరాళములు
8) సబ్సిడీలు మరియు గ్రాంట్లు
9) జాతీయ మరియు వాణిజ్య బ్యాంకుల నుండి రుణములు
10) ఇతరములు

పై పద్ధతుల ద్వారా సేకరించిన నిధులను సంఘం తన ఉద్దేశ్యముల సాధన కొరకు వినియోగించవలెను. వెంటనే ఖర్చు చేయవలసిన అవసరం లేని నిధులను ఆం.ప్ర. సహకార సంఘాల చట్టం, 1964కు లోబడి, మహాజన సభ చేసిన తీర్మానం మేరకు సంఘ మేనేజింగ్ కమిటి పెట్టుబడి పెట్టవలెను.

**గమనిక :** సంఘం చేయు మొత్తం అప్పులు సభ్యులు చెల్లించిన వాటాధనం మరియు క్షేమనిధి కలుపగా వచ్చిన మొత్తమునకు .................... రెట్లకు మించి ఉండరాదు. సభ్యేతరులనుండి రిజిస్ట్రారు అనుమతి పొందిననే తప్ప డిపాజిట్లను సేకరించరాదు.

## 17. యితర అప్పులు :

డిపాజిట్ల రూపములో కాక ఇతర విధములుగా సభ్యులనుండి కాని, సభ్యేతరుల నుండి కాని, యితర సహకార సంస్థలనుండి కాని పాలకవర్గమువారు అప్పులు చేయుటకు అర్హత కలిగియున్నారు; అయితే, సంఘ మొత్తం ఋణాధికారము చెల్లింపబడిన వాటాధనము (+) క్షేమనిధికి పది రెట్లకు మించకూడదు; మరియు అప్పుతెచ్చిన యే మొత్తములమీద ........ శాతమునకు మించి వడ్డీ చెల్లించ కూడదు. సహకార కేంద్ర బ్యాంకు నుండి తెచ్చిన అప్పులమీద మాత్రము, బ్యాంకు దఫదఫాలుగా నిర్ణయించు రేటు ప్రకారము వడ్డీ చెల్లించుచుండవలెను. అయితే అటువంటి ఋణములను, సంఘము సభ్యత్వము కలిగియున్న యూనియన్ పాలకవర్గము శాంక్షను చేసినప్పుడు తప్ప, సంఘ పాలకవర్గము అప్పుచేయరాదు.

## 18. పాలకవర్గము :

ఎ) మహాజనసభ, దఫదఫాల, ఆమోదించిన తీర్మానములకు లోబడి సంఘ పాలనా వ్యవహారములు పాలకవర్గముచే నిర్వహింపబడవలెను. పాలకవర్గములో తొమ్మిదిమంది (9)కి మించక సభ్యులుండవలెను.

బి) ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల నిబంధనల (1964)లో 22 నిబంధన ప్రకారము ఎప్పటికప్పుడు జరుగు సవరణల ననుసరించి పాలకవర్గ సభ్యులు మహాజనసభచే ఎన్నుకొనబడవలెను. ఎన్నికైన పాలకవర్గ సభ్యులు ఐదు సంవత్సరములపాటు పదవిలో నుందురు, పాలకవర్గము గడువు, అధ్యక్షుడు పదవీ స్వీకారము చేసిన తేదీ నుండి ప్రారంభమై అధ్యక్షుని పదవి కాలము ఐదు సంవత్సరములు అంతమగుటలో పూర్తి అగును, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టం 7 (1964) చట్ట విధుల ప్రకారము రిజిస్ట్రారు పదవీకాలము పొడిగించితేనేతప్ప పాలకవర్గ సభ్యులు యావన్మంది సంఘ పాలకవర్గము గడువు పూర్తి అయినవెంటనే, తమ పదవులను ఖాళీచేయవలసియుండును. పాలకవర్గము సభ్యులు యావన్మంది ఒకేసారి నిర్ణీత కాలము మూడు సంవత్సరములకు యెన్నుకొనబడవలెను. అనుకోని పరిస్థితులలో యేర్పడిన ఖాళీలను, మిగతా పాలకవర్గ సభ్యులు తమ సమావేశములో కో ఆప్షన్ ద్వారా భర్తీచేసుకొనవలెను. అనుకొననివిధముగా ఏర్పడిన ఖాళీలలో కోఅప్ట చేసుకొనబడిన సభ్యులుకూడా,పాలకవర్గము పదవీకాలము ముగిసినప్పుడు తమ పదవులను కూడా ఖాళీచేయవలసియుండును. పాలకవర్గములో ఖాళీ లేక ఖాళీలున్నంత మాత్రమున పాలకవర్గము నిర్ణయములు చెల్లకపోవు. పాలకవర్గ సభ్యుడెవరైనను తన స్థానమునకు రాజీనామా చేయాలనుకుంటే సంఘ సెక్రటరికి ఉత్తరముద్వారా తెలియచేయవచ్చును. అయితే దానిని పాలకవర్గము ఏతేదీన ఆమోదించునో ఆ తేదీ నుండియే అది అమలులోనికి వచ్చును.

మహాజనసభ తమ యిష్టము వచ్చినప్పుడు ఎన్నికైన పాలకవర్గ సభ్యుని ఎవరైనను తొలగించి ఆయనస్థానే వేరొక సభ్యుని ఎన్నుకొనవచ్చు మరియు ఆ విధముగా ఎన్నుకొనబడిన సభ్యుడు పాలకవర్గము యొక్క మిగతా పదవీకాలమునకు మాత్రమే పదవిలో నుండును.

సి) పాలకవర్గము నందలి సభ్యులు తమలోనుండి ఒక అధ్యక్షునిని ఒక ఉపాధ్యక్షున్ని మరియు ఒక కార్యదర్శిని ఎన్నుకొనవలెను.

**18.ఎ)** పాలకవర్గము నెలరోజులకొకసారి కాని అవసరమునుబట్టి, అంతకన్న తరచుగాకాని సంఘ వ్యవహారములను చర్చించుటకు సమావేశము కావలెను. సమువేశమునకు 'కోరం' (5). పాలకవర్గముచే చర్చింపబడు విషయములన్నియు అధిక సంఖ్యాకుల ఓటు నిర్ణయమునుబట్టియే పైసలా చేయబడవలెను. ఓట్లు సమానముగా వచ్చిన యడల అధ్యక్షుడు లేదా ఆ సమావేశమునకు అధ్యక్షత వహించుచున్న పాలకవర్గ సభ్యుడు కాస్టింగ్ ఓటు (అదనపు ఓటును) ఉపయోగించవలెను; పాలకవర్గ సభ్యుడెవరైనా, తన స్వవిషయము చర్చకువచ్చినప్పుడు, సభలో నుండరాదు.

ఈ పేరాలో యేమి చెప్పబడినప్పటికి దానిలో నిమిత్తములేకుండ సంఘ సెక్రటరి, కనీసము 5 గురు సభ్యులుకాని, రిజిస్ట్రారుకాని పాలకవర్గ సమావేశమును యేర్పాటు చేయమని కోరినప్పుడు 15 రోజులలోగా సమావేశమును యేర్పాటు చేయవలెను పాలకవర్గ సమావేశమునకు 7 రోజుల వ్యవధి యివ్వవలెను.

బి) పాలకవర్గ సభ్యుడు పాలకవర్గ సమావేశములకు వరుసగా మూడుసార్లు హాజరుకానియెడల ఆయన పాలకవర్గ సభ్యుడుగా ఉండుటకు వీలులేదు. అయితే, పాలక వర్గమువారు నిబంధనల ననుసరించి ఆయనను తిరిగి పాలక వర్గమునకు, కావలెనంటే తీసుకొనవచ్చు.

## 19. పాలకవర్గం యొక్క అధికారములు :

1) సభ్యులను చేర్చుకొనుటకు మహాజనసభకు సిఫారసు చేయుట ;

2) సభ్యులకు వాటాల కేటాయింపు మరియు వాటాల బదిలీ విషయంలో మహాజన సభకు సిఫారసు చేయుట.

3) సెక్షన్ 21 క్రింద అనర్హతకు గురైన సభ్యుల తొలగింపుకు మహాజన సభకు సిఫారసు చేయుట ;

4) సెక్షన్ 21ఎ, 21 ఎఎ, 21 బి క్రింద అనర్హతకు గురైన పాలకవర్గ సభ్యుల తొలగింపుకు మరియు 21బి కింద విరమించుకున్న కమిటీ సభ్యున్ని తిరిగి నియమించుటకు మహాజనసభకు సిఫారసు చేయుట మరియు వివిధ నివేదికలను మహాజనసభ ముందుంచుట ;

5) రుణములు లేదా డిపాజిట్ల రూపంలో నిధులను సేకరించుట మరియు సేకరించిన

నిధులను పెట్టుబడి పెట్టుట ;

6) సభ్యులను చేర్చుకున్న తేదీని అనుసరించి ముఖ్య కార్యనిర్వహణాధికారి సిఫారసుల మేరకు సభ్యులకు రుణములు, అడ్వాన్సులు మంజూరు చేయడంతో పాటు ఇతర సేవలు లేక సౌకర్యములను కల్పించుట ;

7) వార్షిక బడ్జెట్ కేటాయింపులకు లోబడి సంఘ వ్యాపారానికి అవసరమైన నిధులను మంజూరు చేసి, విడుదలచేయుట ;

8) తమ పదవీ కాలపరిమితి ముగియక ముందే సంఘ నిబంధనావళిని అనుసరించి నూతన పాలక మండలికి ఎన్నికలు జరిపించుట ;

9) చట్టంలో పేర్కొన్న ప్రకారం సాధారణ సమావేశాలను నిర్వహించుట ;

10) నిర్ణీత గడువులోగా సంఘ లెక్కలను ఆడిట్ చేయించి, ఆడిట్ రిపోర్టును మహాజనసభ ముందుంచుట ;

11) సంఘ దైనందిన వ్యవహారాలకు సంబంధించి తన నిర్ణయము తీసుకొనుట ;

12) పరిపాలన మరియు ఆపత్కాల నిధి లభ్యతనుబట్టి మహాజనసభ మరియు రిజిస్ట్రార్ ఆమోదంతో ఉద్యోగుల నియామకం, అర్హతలు, జీతభత్యములను నిర్ధారించుట;

13) సెక్షన్ 51 కింద విచారణ నివేదికనూ, సెక్షన్ 52 లేదా 53 కింద తనిఖీ నివేదికను, సెక్షన్ 50 కింద ప్రత్యేక ఆడిట్ నివేదికను నిర్ణీత గడువులోగా మహాజనసభ ముందుంచుట ;

14) సెక్షన్ 50, 51, 52, 53ల కింద అందజేయబడిన నివేదికల్లో చూపబడిన తప్పులను సరిదిద్దుట.

15) సెక్షన్ 59 కింద సంఘం యొక్క ఎవరేని అధికారిని లేక ఉద్యోగిని పదవినుంచి తొలగించుట ;

16) ఈ చట్టం లేదా ప్రస్తుతం అమలులో ఉన్నా ఏదేని ఇతర చట్టం కింద నేర ప్రవృత్తికి చెందిన అభియోగం మోపబడిన ఎవరేని వ్యక్తిపై దావా వేయుటకు చర్య చేపట్టుట

17) అపరాధుల జాబితాను తయారుచేసి, నిర్దేశించిన రీతిలో ప్రచురించి, దానిని మహాజనసభ ముందుంచుట ;

18) రావలసిన రుణములను సమీక్షించి, వాయిదామీరిన రుణములు మరియు అడ్వాన్స్‌ల వసూలుకై న్యాయపరమైన చర్యలు గైకొనుట ;

19) సంఘ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారమును పర్యవేక్షక మండలికి, రిజిస్ట్రారుకు, సంఘం అనుబంధింపబడిన ఆర్థిక బ్యాంక్‌కు మరియు సమాఖ్య సంఘమునకు అందజేయుట ;

20) పాలకవర్గ సభ్యులకు, వారి దగ్గరి బంధువులకు మంజూరు చేసిన అప్పులు మరియు వారు సంఘంతో చేసిన వ్యాపారం, వారిలో బకాయి పడిన వారి జాబితా, వారి నుండి బకాయిలను వసూలు చేయుటకు చేపట్టిన చర్యలు మొదలగు వాటిని మహాజన సభ ముందుంచుట ;

21) సంఘ వార్షిక నివేదిక, వార్షిక ఆర్థిక పట్టికలు, వార్షిక ప్రణాళిక మరియు బడ్జెట్‌ను మహాజనసభ ముందుంచుట ;

22) సంఘ సభ్యులు, ఉద్యోగులు, అధికారులకు సహకార విద్య మరియు శిక్షణను అందించుటకు చర్యలు చేపట్టుట ;

23) ఈ క్రింది అంశాలకు సంబంధించిన సమాచారమును, నివేదికలను, వివరణలను తయారు చేయించి మహాజన సభ ముందుంచుట ;

ఎ) ఆస్తుల విక్రయం

బి) నగదు మరియు వస్తు నిల్వలలో లోటు

సి) క్షేమనిధి, ఇతర నిధుల ఏర్పాటుతోపాటు నికర లాభమును వినియోగించుటకై రూపొందించిన ప్రతిపాదనలు,

డి) పారు బాకీల రద్దు,

ఇ) సభ్యత్వం నుండి తొలగింపు,

ఎఫ్) సహకార విద్యానిధి, పరిపాలన మరియు సాదరుఖర్చుల నిధి ఏర్పాటు,

జి) సంఘ ఆశయాలకు విరుద్ధంగా పనిచేసిన సభ్యుల బహిష్కరణ,

హెచ్) ఆర్థిక బ్యాంక్ లేక ఇతర సంఘాలకు సంఘాన్ని అనుబంధించుట;

ఐ) ఆర్థిక బ్యాంక్ లేక ఇతర సంఘములకు ప్రతినిధులను ఎంపికచేయుట ;

జె) పర్యవేక్షక మండలి, అంతర్గత ఆడిటర్ల నియామకం, వారి నివేదికల పరిశీలన, అనువైన చర్యలను చేపట్టుట.

## 20. అధ్యక్షుని అధికారాలు : విధులు :-

1) సంఘ పరిపాలనా నిర్వహణకు సంబంధించి అధ్యక్షుడు సర్వాధికారి :

2) సంఘం యొక్క ఆస్తులు, నగదు తదితర నిల్వలు అధ్యక్షుని ఆధీనంలో ఉండును. ఈ అధికారమును అధ్యక్షుడు కార్యదర్శికి అప్పగించవచ్చును.

3) సంఘం పేరిట వ్రాయబడు పత్రములు, దస్తావేజులు మొదలగునవి సంఘ అధ్యక్షుని తరపున వ్రాయవలెను.

4) సంఘ కార్యదర్శి లేనప్పుడు సంఘ పుస్తకములు వ్రాసి ఉంచవలసిన బాధ్యత అధ్యక్షునిదే ;

5) కార్యదర్శితో పాటు సంఘంలో వ్రాసి ఉంచిన పుస్తకములలోని అంశములను అధ్యక్షుడు కూడా ధృవీకరించవలెను.

## 21 ఉపాధ్యక్షుడు :-

సంఘాధ్యక్షుడు మూడు మాసములకు మించి సంఘ విధులకు హాజరుకానపుడు అధ్యక్షుని అధికారాలు తాత్కాలికంగా ఉపాధ్యక్షునికి సంక్రమించును. అధ్యక్షుడు మరణించినా లేదా రాజీనామాచేసినా తిరగి నూతనముగా అధ్యక్షుడు ఎన్నుకోబడే వరకు, అధ్యక్షుని అధికారాలు ఉపాధ్యక్షునికి సంక్రమించును.

## 22. కార్యదర్శి అధికారాలు మరియు బాధ్యతలు :-

ఎ) అధ్యక్షుని అజమాయిషీకి లోబడి కార్యదర్శి సంఘ పరిపాలన మరియు నిర్వహణకు సంబంధించిన అధికారములు కలిగి ఉండును. సంఘం తరపున వ్యాజ్యములు వేయుటకు గాని లేక సంఘంపై వేయబడిన వ్యాజ్యములను ఎదుర్కొనుటకు గాని కార్యదర్శికి అధికారం కలదు. సంఘం పేర వ్రాయబడు పత్రములు, దస్తావేజులు/ అధ్యక్షుడు మరియు కార్యదర్శి ఆధీనంలో ఉండును.

బి) పాలకవర్గం లేదా అధ్యక్షుడు దఫదఫాలుగా దత్తంచేయు అధికారాలను కార్యదర్శి చెలాయించును.

సి) పాలకవర్గం వారు నిర్ణయించిన పరిమితులకు లోబడి బ్యాంక్ ఖాతాలపై లావాదేవీలు జరుపుటకు అధికారం ఉండును.

డి) 1. సంఘమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరములు నడుపుటకు అధికారము మరియు ఖాతాల పుస్తకములను, రిజిష్టర్లను వ్రాయించుటకు బాధ్యత కలిగి ఉండును.

2. ఉపనిబంధనల మేరకు సంఘ వ్యాపారాన్ని నిర్వహించవలెను.

3. డిపాజిట్లను సేకరించుటకు, సేకరించిన డిపాజిట్లకు సంబంధించి రూపొందించబడిన నిబంధనల మేరకు డిపాజిట్ సర్టిఫికేట్‌లను జారీచేయుటకు మరియు గడువు ముగిసిన డిపాజిట్ మొత్తాలను వడ్డీతో సహా చెల్లించుటకు అధికారం కలిగి ఉండును.

4. బడ్జెట్ కేటాయింపులకు లోబడి, ప్రతి పద్దుకు పాలకవర్గం నిర్ణయించిన పరిమితులకు లోబడి, కంటెంజెంట్ (చిల్లర) ఖర్చులను చేయుటకు అధికారం కలిగి ఉండును.

5. సంఘ సభ్యత్వం కోరే అభ్యర్థుల నుండి దరఖాస్తులను తీసుకొని, వాటిని రికార్డు చేసి, పాలకవర్గమునకు సమర్పించవలెను.
పాలకవర్గ నిర్ణయాన్ని చట్టం నిర్దేశించిన గడువులోపల దరఖాస్తు దారులకు తెలియజేయవలెను.

6. సంఘమునకు సభ్యులు చెల్లించిన మొత్తములకు సంఘం పేరున ఉండే రషీదులు ఇవ్వవలెను.
(సంఘం పేర ఇవ్వబడే రషీదులు, ధృవపత్రాలు, బాండ్లు మొదలగు వాటిపై కార్యదర్శితోపాటు పాలకవర్గంలోని ఇద్దరు సభ్యులు, ప్రత్యేకించి ఆ ఇద్దరిలో ఒకరు అధ్యక్షుడు లేక ఉపాధ్యక్షులు సంతకం చేయవలెను)

7. సంఘ వ్యాపార నిర్వహణకు సంబంధించిన ఓచర్లను, రషీదులను, ఆస్తి అప్పుల పట్టికను, ఇతర అవసరమైన పత్రములను లేక నివేదికలను తయారుచేయుటకు కార్యదర్శి బాధ్యుడై యుండవలెను.

8. రిజిస్ట్రార్‌చే కోరబడు ఇతర పత్రములు, పట్టికలు, నివేదికలు తయారు చేయించి పంపించు బాధ్యత కార్యదర్శిపై కలదు.

9. మహాజన సభ జరుపుటకు ముందు మరియు ఎన్నికలు జరుపుటకు ముందు బైలాలో నిర్దేశింపబడిన రీతిలో ఓటు హక్కు కలిగిన లేదా ఓటు హక్కులేని సభ్యుల జాబితాను తాయారుచేసి పాలకవర్గం అనుమతితో సంఘ ముఖ్య కార్యాలయం మరియు దాని శాఖల నోటీస్ బోర్డులందు ఉంచవలెను.

## 23. మహాజన సభ అధికారాలు :-

సంఘంపై తుది అధికారం మహాజనసభ (సర్వ సభ్య మండలి) పరమై ఉండును. అయితే సహకార సంఘాల చట్టం, నిబంధనలు, బైలాల ద్వారా పాలకవర్గానికి గాని లేదా సంఘం యొక్క ఏ ఇతర అధికారికి గాని సంక్రమించిన అధికారాలను వినియోగించుటకు మహాజనసభ తన అధికారాలతో భంగం కలిగించరాదు. సంఘ వ్యవహారాలను పరిష్కరించుటకు పాలకవర్గము సహకార సంవత్సరంలో రెండు పర్యాయాలు మహాజనసభను విధిగా సమావేశపర్చవలెను.

ఈ చట్టంలోని ఇతర నిబంధనలకు లోబడి సర్వసభ్య మండలికి ఈ క్రింది అధికారాలు ఉండును.

1) సభ్యులను చేర్చుకొనుటకు మరియు తొలగించుట; కమిటీ సభ్యుల ఎన్నిక మరియు తొలగించుట ;
2) రిజిస్ట్రార్‌కు వార్షిక నివేదికలు సమర్పించుట ;
3) ఆడిట్ రిపోర్ట్, వార్షిక నివేదికల పరిశీలన ;
4) నికర లాభాలను పరిష్కరించుట ;
5) నిబంధనావళి సవరణ ;
6) సభ్యుని బహిష్కరించుట ;
7) ఆదాయ వ్యయాలకు, సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ఆమోదించుట ;
8) ఆర్థిక సహాయం చేయుబ్యాంక్‌కు లేదా ఇతర సంఘాలకు సంఘాన్ని అనుబంధీకరించుట ;
9) ఫైనాన్సింగ్ బ్యాంక్ లేక ఇతర సొసైటీలకు తమ సొసైటి తరపున ప్రతినిధులను ఎంపిక చేయుట
10) సంఘమునకు మంజూరు చేయబడిన అప్పులను, అడ్వాన్సులను, సమీక్షించుట ; మరియు పాలకవర్గ సభ్యులు లేక వారి దగ్గరి బంధువులకు ఇవ్వబడిన అడ్వాన్సులు, అప్పులను సమీక్షించుట ; వారు సంఘముతో జరిపిన వ్యాపారమును సమీక్షించుట; వారి నుండి సంఘానికి బకాయిలు ఉన్నట్లయితే ఆ విషయమును రిజిస్ట్రార్‌కు రిపోర్టు చేయుట
11) అంతర్గత ఆడిటర్లను నియమించుట ;
12) అంతర్గత ఆడిటర్ల నివేదికను పరిశీలించుట ;
13) సహకార విద్యానిధిని ఏర్పాటు చేయుట ;
14) సెక్షన్ 50 క్రింద ప్రత్యేక ఆడిట్ నివేదికను, సెక్షన్ 51 కింద చేయబడిన విచారణ నివేదికను, సెక్షన్ 52,53ల క్రింద చేయబడిన తనిఖీ నివేదికలను పరిశీలించుట.
15) పారుబాకీలపై నిర్ణయం తీసుకొనుట ;
16) సరుకు మరియు నగదు నిల్వలలోని లోటును భర్తీ చేయుటకు ఏర్పాట్లు చేయుట;
17) పర్యవేక్షక మండలిని ఏర్పాటు చేయడం, దాని విధులు, బాధ్యతలను నిర్ధారించడం మరియు దాని నివేదికలను పరిశీలించుట ;
18) సంఘ ఆస్తులు, అప్పుల బదలాయింపు, సంఘ విభజన లేక మరొక సంఘంలో విలీనంపై నిర్ణయం తీసుకొనుట ;
19) పాలకవర్గ సభ్యుల సమావేశపు హాజరును సమీక్షించుట ;
20) సభ్యత్వమును సమీక్షించుట ;
21) బకాయిలను మరియు బకాయిదారులను సమీక్షించుట ;
22) సిబ్బంది నియమావళిని, వారికి చెల్లించాల్సిన జీతభత్యములను మరియు సాదరు ఖర్చులను పరిపాలన మరియు కాంటెంజెంట్ నిధికి లోబడి ఆమోదించి రిజిస్ట్రార్ ఆమోదమునకు పంపుట ;

పై 8,9 అంశములకు సంబంధించిన అధికారములను మహాజన సభ పాలకవర్గమునకు దత్తం చేయవచ్చును.

## 24. పాలకవర్గ సభ్యుల అనర్హతలు :

సంఘ పాలకవర్గమునకు ఎన్నుకొనబడుకు లేదా పాలకవర్గ సభ్యుడుగా నుండుటకు

యీ దిగువ సందర్భములలో సభ్యుడు అనర్హుడగుచున్నాడు;

ఎ) బైలాలో సభ్యత్వమునకు నిర్ణయించిన అర్హతలను కలిగిలేనప్పుడు,

బి) సంఘ వేతనోద్యోగికి లేదా పెట్టుబడి బ్యాంకు వేతనోద్యోగికి దగ్గర బంధువు అయినప్పుడు;

సి) మూడు మాసములుగా సంఘమునకు బకాయిపడి యున్నప్పుడు, సంఘమునకుగాని, మరే యితర సంఘమునకు 3 మాసముల ప్రాప్తికి బకాయిదారుడైనప్పుడు ;

డి) సంఘ క్రయ విక్రయ వ్యాపారములో ప్రత్యక్షముగా కాని, పరోక్షముగా కాని, స్వలాభమున్నప్పుడు; మరియు

ఇ) సంఘమునకు లేదా సంఘ సభ్యులకు వ్యతిరేకముగ వ్యవహరించునప్పుడు;

ఎఫ్) రిజిస్ట్రారు, మామూలు ధోరణిలోకాని, ప్రత్యక్షముగా కాని సంఘ విద్రోహకరమని ప్రకటించిన వ్యాపారమును సంఘము చేయుచున్నప్పుడు;

జి) చట్టము, చట్టనిబంధనలు, బైలాలకు అనుగుణంగా పాలకవర్గము సంఘ వ్యాపార నిర్వహణకు అనువైన ఉపనిబంధనలను రూపొందించుకొనుటకు అధికారము కలిగియున్నది అట్టి ఉపనిబంధనలను సంఘ మినిటు పుస్తకములో నమోదుచేసి. రిజిస్ట్రారు ఆమోదమునకు పంపవలెను రిజిస్ట్రారు ఆమోదమును తెలిపిన తరువాతనే అవి అమలులోకి వచ్చును.

హెచ్)పాలకవర్గము అవసర ప్రాప్తికి, స్పెషల్ కమిటీలనుకాని, సబ్ కమిటీలనుకాని యేర్పాటు చేసుకొని, వాటికి నిర్ణీత అధికారములను దత్తతచేయవచ్చు.

## 25. సభ్యుల చెల్లింపుకు రశీదు ఇవ్వవలెను :

ఎ) సభ్యులు సంఘమునకు చెల్లించిన మొత్తములకు రశీదులు యివ్వబడవలెను. అది అధ్యక్షునిచే కాని, కార్యదర్శిచే కాని సంతకము చేయబడవలెను. సభ్యులు కాని వారినుండి ధనము తీసుకొన్నప్పుడు రశీదులుకాని, యితర పత్రములుకాని అధ్యక్షునిచేతను, కార్యదర్శి, పాలకవర్గములోని యితర సభ్యులచే తను సంతకములు చేయబడవలెను.

బి) సంఘము నిల్వ నగదును, రిజిస్ట్రారు ఆమోదము పొందిన సంఘమునకు చేరువలోనున్న బ్యాంకులో డిపాజిటు చేయవలెను. సాధ్యమైనంతవరకు ఖర్చులన్నీ చెక్కురూపములోనే చేయవలెను. అయితే, నగదు రూపములో మాత్రమే చేయవలసిన కొన్ని ఖర్చులకు కావలసిన మొత్తమును బ్యాంకునుండి చెక్కుద్వారా తీసుకుని నగదు అందిన రెండు రోజులలో ఆయా ఖర్చులను చేయవలెను. ఏకారణముచేతనైనా రెండు రోజులలో ఖర్చుకాకుండ నిలచియున్న మొత్తమును తిరిగి బ్యాంకు ఖాతాకు జమకట్టవలెను. చిన్నచిన్న ఖర్చుల నిమిత్తము రు..... నిల్వ ఉంచుకొనవచ్చును.

**26.** సంఘము ప్రతి సంవత్సరము రిజిస్ట్రారు చెప్పిన ప్రకారము (ఎ) జమ ఖర్చుల స్టేట్‌మెంటు (బి) లాభనష్టముల ఖాతా (సి) ఆస్థి అప్పుల పట్టిక (డి) రిజిస్ట్రారు కోరిన తదితర స్టేట్ మెంట్లను, తయారు చేయవలెను.

స్టేట్ మెంట్లు మార్చి మాసాంతమునకు తయారుచేసి, 31 మార్చినెల ముగిసిన తరువాత 15 (పదిహేను) రోజులలో రిజిస్ట్రారుకు పంపవలెను. రిజిస్ట్రారు ఆ స్టేట్ మెంటును సరిచూసి, ఆడిట్ సర్టిఫికెట్ జారీచేసిన తరువాత, ఆయన చెప్పిన ప్రకారము, ఆయా స్టేట్‌మెంట్లను ప్రకటించవలెను.

## 27. సర్వసభ్య సమావేశములు :

పాలకవర్గము వారు మహాజన సభ సమావేశమును ఎప్పుడైనా ఏర్పాటు చేయ్యవచ్చు. కాని అటువంటి సమావేశములు ప్రతి సహకార సంవత్సరములో రెండుసార్లు జరగవలెను. అయితే ఒక సమావేశానికి మరో సమావేశానికి కనీసం ఆరునెలల వ్యవధి ఉండవలెను.

**27 బి)** మహాజనసభ పాలకవర్గముచే ఎప్పుడైనా సమావేశ పరచవచ్చు, మరియు మొత్తము మహాజనసభలో 2/3 వంతు కోరినప్పుడు కాని, రిజిస్ట్రారు కోరినప్పుడు కాని, ఆయనచే

అధికారము పొందినవ్యక్తి కోరినప్పుడుకాని, పెట్టుబడి బ్యాంకు కోరినప్పుడుకాని, రిక్విజిషన్ అందిన 30 రోజులలోగా మహాజనసభ యేర్పాటు చేయబడవలెను.

## 28. మహాజన సభ సమావేశానికి నోటీసు :

మహాజనసభ మీటింగు నోటీసులో, మీటింగువేళ, (గంటలు) స్థలము, తేది ఉదహరింపబడి, నోటీసు కనీసము 20 రోజులు ముందుగానైనా జారీచేయబడవలెను. అటువంటి నోటీసులు ఈ దిగువ చెప్పిన పద్ధతులలో యే ప్రకారముగానైనా పంపబడవలెను.

(1) లోకల్ డెలివరి, లేక (2) సర్టిఫికెట్ ఆఫ్ పోస్టింగుతో పోస్టుద్వారా

ఎ) **కోరం:**సమావేశమునకు హాజరు కావలసిన కనీస సభ్యుల సంఖ్య (కోరం)...... లేదా మొత్తం సభ్యులలో 1/10 వంతు కాని, ఏది తక్కువైతే అది

బి) అధ్యక్షుడు కాని, సభ అధ్యక్షత వహించుటకు సమావేశమైన వారి నుండి అందునిమిత్తము ఎన్నుకొనబడిన సభ్యుడుకాని మహాజనసభకు అధ్యక్షత వహించవలెను.

సి) ఓట్లు సమానముగా వచ్చినయడల అధ్యక్షస్థానములో నున్నవారికి మరొక ఓటు, కాస్టింగ్ ఓటు పేరుతో నుండును.

డి) మహాజనసభ లేక పాలకవర్గ సభ, లేక సబ్‌కమిటీ సమావేశ వివరములు సంఘ మినిటు బుక్కులో నమోదు చేయబడి, చివర సభాధ్యక్షునిచే సంతకము చేయబడవలెను.

## 29. అప్పులు :

పాలకవర్గము సభ్యులకు అప్పులు మంజూరుచేయు అర్హత కలిగియున్నది. అయితె, ఏ సభ్యుడు, తన హక్కు ఉన్నట్టుగా అప్పును అడగకూడదు. సభ్యుడు కాని ఏ వ్యక్తికి అప్పు యివ్వబడకూడదు.

తాను యిచ్చిన అప్పును సభ్యుడు దుర్వినియోగము చేసినట్లు పాలకవర్గము భావించిన యడల, అప్పు తీర్మానము గడువు ముగియకముందే పాలకవర్గము వడ్డీతోసహా, ఇచ్చిన అప్పును వసూలు చేసుకొనుటకు అర్హతను కలిగియున్నది.

## 30. ఈ దిగువ ప్రయోజనములకు అప్పులు యివ్వబడవలెను.

1) పడవలు, వలలు, నూలు, మరియు యితర చేపలవేట సాధనములకు,

2) ఆహార ధాన్యములు మొదలైన నిత్యజీవితావసర వస్తువుల కొనుగోలుకు నిర్ణయింపబడినమేరకు

3) రు. 30లకు మించకుండా, శుభాశుభ కార్యములకు,

4) ఎండుచేపల కొనుగోలుకు,

5) గవర్నమెంటు కిస్తీలు చెల్లింపు వగైరా అవసరములకు,

6) భూమి సాగుబడికి.

## 31. ఈ దిగువ పద్ధతులలో ఏ విధముగానైనా అప్పులను బట్వాడాచేయవలెను:

1) పొదుపు డిపాజిట్ కాని, యితర డిపాజిటుకాని ఏమైనా ఉంటె, దాని హామీపై 90 శాతం.

2) అప్పు తీసుకొనే సభ్యుడు, మరో యిద్దరు సభ్యుల వ్యక్తి సమిష్ఠి జామీనుపై.

3) తనఖా వగైరాలులేని స్థిరాస్థి అప్పుతీసుకొనే సభ్యుని పేర ఉన్నట్లయితే, దాని తనఖాపై, ఆనాటికున్న మార్కెట్ ధరలో 50 శాతం. ఈ ఆస్థితో సంబంధం ఉన్న వారందరూ కలిసి తనఖా వ్రాయాలని పాలకవర్గం పట్టుపట్టాలి. వాళ్ళు సంఘంలో సభ్యులు కాకాపోయినాసరే అప్పుతీసుకునే సభ్యునితో తనఖా వ్రాసేవారు జామీనుదారులుగా తనఖా పత్రముపై సంతకములు చేయవలెను.

## 32. అప్పుల వసూళ్ళు :

అప్పు తీర్మాన గడువు లోపల, అప్పును, సులభ వాయిదాలలో, అప్పుతీసుకున్న సభ్యుడు తీర్చవచ్చు. ప్రతి చెల్లింపు తరవాత నిలచిఉన్న అసలు పైన వడ్డీ లెక్కగట్టబడవలెను. అయితే వాయిదాల చెల్లింపు రూపాయలలో మాత్రమె ఉండవలెను. నెల మధ్యలో అప్పు చెల్లింపు జరిగేయడల అటువంటి మొత్తమునకు వడ్డీ ముందు నెల మొదటి తేదీ నుండి లెక్కకట్టబడవలెను.

**33.** అప్పు శాంక్షన్ చేసినప్పుడే తీర్మానగడువును అప్పుతీసుకున్న అవసర స్వభావమునుబట్టి పాలకవర్గము నిర్ణయించవలెను. వలలకు, పడవలకు మొదలైనవాటికి యివ్వబడే ఋణములు ఒకటి రెండు సంవత్సరములలో చెల్లించుపద్ధతిలో యివ్వవచ్చు, ఋణములన్నీ గడువు తేదీలోపల నెలసరి సమాన వాయిదాలలో, ఆ వాయిదా నెల ముగిసేలోపల చెల్లింపబడవలెను. పాలకవర్గము, బైలాలో చెప్పబడిన ప్రకారము యే నెలసరి వాయిదానైనా నిలుపుచేయవచ్చు అసలు, వడ్డీ చెల్లింపు వాయిదాకు గడువు పొడిగింపును అనుమతించరాదు.

**34.** సభ్యుడుగాని, ఇదివరలో సభ్యుడుగానున్న వ్యక్తిగాని సంఘమునకు బాకీయేమైన ఉన్నయెడల, అతనికి సంఘములోనున్న వాటాధనము, డిపాజిటులు తదితర మొత్తములపై సంఘమునకు మొదటి హక్కు యేర్పడును. సంఘము సదరు వాటాధనము, లేదా డిపాజిటు లేదా తదితర మొత్తములకు సభ్యుడు లేక వెనకటి సభ్యుడు చెల్లించవలసిన మొత్తములను తనకు రావలసిన బాకీ క్రింద జమకట్టుకొను అధికారము కలిగియున్నది.

**35.** సంఘమునకు బాకీ ఉన్న సభ్యుడు సొమ్ము చెల్లించినప్పుడు ఆ చెల్లించిన మొత్తమును యీ దిగువ క్రమములో సంఘము జమకట్టుకొనవలెను.

1 సభ్యునివద్ద నుండి వసూలు చేయబడవలసిన రుసుములు, జరిమానాలు, పోస్టు రిజిస్ట్రేషన్ మొదలైన చిల్లర ఖర్చులు. తరువాత,

2 అతడు చెల్లించవలసిన వడ్డీ, ఆ తదుపరి

3 అసలు

**36.** అప్పుదుర్వినియోగమైన కారణముగా అప్పును పాలకవర్గము రద్దు చేసిన యడల నిర్ణయించిన వాయిదా చెల్లింపబడగానే గడచిపోయిన యడల, అప్పు ఖాతాను వెంటనే ముగించవలెను. పాలకవర్గము, అప్పు తీసుకున్న సభ్యునికి ఆ సంగతి తెలియపరచవలెను అతనినుండి రావలసిన అసలు ఖాతా ముగింపు వరకు అయిన వడ్డీ మొత్తములను కూడా తెలియచేయవలెను. వాటినుండి బాకీ తీర్మానము తేదీ వరకు నెలకు రూ.... వడ్డీ లెక్కకట్టి వసూలు చేయవలెను. బాకీ వసూలుకు సత్వర చర్చలకు తీసుకొనవలెను.

## 37 వ్యాపారము :

1) సంఘము చెఱువులు/కాలువలు/మరుగు కాలువలువంటి నీటి వనరులను ప్రభుత్వము / పంచాయితీ పురపాలక సంఘము నుండి క్రయము పొంది లేక కౌలుకు తీసుకుని లేక మరొక విధముగా కాని సంపాదించినప్పుడు వాటిలో చేపలుపట్టు హక్కును సభ్యులందరికి సరిసమానముగా పంచవలెను.

2) చేపలవేట అభివృద్ధికి కావలసిన వలల కొండీలు మొదలైన సాధనములను ఖరీదు చేసుకొనుటకు కావలసిన ధనమునకు నిధి నొకదానిని యేర్పాటు చేయునిమిత్తము పాలకవర్గమువారు ధనమును వసూలుచేయు అధికారము కలిగియుండును. ఆ విధముగా వసూలు చేయబడవలసిన మొత్తము ధనము చెఱువులు, కాలువలు మొదలైనవాటికి కౌలుకు చెల్లించు మొత్తములో 10 శాతమునకు తక్కువ కాకుండ ఉండవలెను.

3) పాలకవర్గము, సభ్యులు పట్టిన చేపల అమ్మకమునకు యేర్పాటుచేయవలెను, ఆ వ్యాపారములో, సంఘము సభ్యుల ఏజంటుగా వ్యవహరించవలెను కాని, స్వంత వ్యాపారము చేయుచున్నట్లు వ్యవహరించరాదు. వ్యాపారములో నష్టము వచ్చినయడల, దానిని ఆయా సంఘము భరించవలెను. సభ్యులకు ఎట్టి సంబంధము ఉండకూడదు. సంఘము సభ్యుల ఏజంటుగా వ్యవహరించినప్పుడు, వారి వద్దనుండి వ్రాతమూలకమైన ఏజంటు అధికారమును పొందవలెను. ఉత్తరోత్రా చేపలను సప్లయి చేయగలమని ముందుగానే సంఘము ఎటువంటి కాంట్రాక్టుకు దిగకూడదు. సంఘము తాను యేర్పాటుచేసిన అమ్మకాలపై తగిన కమిషన్ తీసుకొనవచ్చు. సభ్యుల తరపున చేసిన అమ్మక వ్యాపారములన్నియు నగదు వ్యాపారములే అయి యుండవలెను.

## 38. పాలకవర్గ సభ్యులు ఉచితంగానే సేవలందించాలి :

పాలకవర్గ సభ్యుల సేవలు ఉచితసేవలై యుండవలెను. పాలకవర్గ సభ్యులచే యేర్పాటు చేయబడిన కమిటీల సభ్యులు (చేసి ఉంటె) ప్రయాణబత్తెమునకు, దినబత్తెమునకు అర్హులు. ఈ బత్తెములను రిజిస్ట్రారు ఆమోదముతో పాలకవర్గమువారు నిర్ణయించినవై యుండవలెను.

అయితే, సంఘ సమావేశముతోపాటు అదేరోజున లేక ఆ సందర్భములో జరిగిన

వేరు సమావేశములకు హాజరైన సభ్యులకు వేరు ప్రయాణ, దినబత్తెములు యివ్వబడలేదను సర్టిఫికెటును తమ బిల్లుతో జతపరచవలసి యుండును.

## 39. ఉద్యోగుల నిబంధనలు :

ఉద్యోగములలో చేర్చుకొనుట, ఉద్యోగ షరతులు, ఆయా ఉద్యోగములకు చేర్చుకొవలసిన పద్ధతి, సంఘ వేతనోద్యోగులకు, అధికారులకు జీత బత్తెముల స్కేళ్ళను నిర్ణయించుట, సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలను తీసుకొనుట మొదలైన చర్యలకు పాలకవర్గము ప్రత్యేక బైలాలను రూపొందించి, మహాజనసభ ఆమోదముపొంది, రిజిస్ట్రారుచే రిజిష్టరు చేయించవలెను.

## 40. బైలాల సవరణ :

బైలాలకు సవరణ మహాజనసభలో చర్చించి సభలోని అధిక సంఖ్యాకులైన సభ్యుల ఆమోదమును పొందవలెను. మహాజనసభ ఆమోదింపబడిన సవరణను సభ అయిన 30 రోజులలో, రిజిస్ట్రారుకు రిజిస్ట్రేషన్‌కు పంపబడవలెను.

## 41. సభ్యుల జాబితా ప్రకటించుట :

ప్రతి సహకార సంవత్సరము చివరిరోజు సంఘ సభ్యుల జాబితాను వారివారి చిరునామాలతో, తయారు చేయవలెను. ఆ జాబితాను సంఘ కార్యాలయములో, కార్యాలయము పనిచేయు వేళలలో, సంఘ సభ్యుని తనిఖీకై సిద్దముగా నుంచవలెను మరియు కోరిన సభ్యులకు, దాని నకళ్ళను, పాలకవర్గమువారు నిర్ణయించిన రుసుమును వసూలుచేసి యివ్వవలెను.

## 42. లాభముల పంపిణీ :

చీఫ్ ఆడిటరుగాని, ఆయన అధికారము పొందిన వేరొకరుకాని ప్రకటించిన నికర లాభమును, ఆడిటు సర్టిఫికెటు జారీచేయబడిన పిమ్మట యీ దిగువ చూపిన విధముగా పంపిణీ చేయవలెను.

1) నిక లాభములో 25 శాతం క్షేమనిధికి జమకట్టవలెను.

2) ఆడిటు నిమిత్తము సంఘము ఖర్చునుచేయని ఎడల 1964 ఆం.ప్ర.స.సంఘం నిబంధనల (1964) క్రింద నిర్దేశింపబడిన ప్రకారము ఆడిటు ఫీజు చెల్లించనియెడలను నికర లాభములలో 10 శాతం ఆడిట్ నిధికి జమకట్టవలెను.

3) నికర లాభంలో 3 శాతం, రు. 2,500–00ల గరిష్ట మొత్తమునకు లోబడి ఆం.ప్ర. రాష్ట్ర సహకార యూనియన్‌చే నిర్వహింపబడుచున్న విధ్యానిధికి జమకట్టవలెను.

4) మిగతా మొత్తములో ప్రతి షేరు విలువమీద 6 1/2 శాతం మించకుండా, ప్రతి సభ్యుని పేరుమీద డిపాజిటుగా సంఘములో ఉంచవలెను. నెలకు రూపాయికి ఒక పైసా చొప్పున యీ మొత్తముమీద, వడ్డీ ఆడిటు అయిన తరువాత యివ్వబడును. సభ్యుడెవరైనా సభ్యత్వమునకు అనర్హుడైనా, చనిపోయినా, సభ్యత్వమునకు రాజీనామాచేసిన ఆయన తాలూకు నిలవ ఉన్న మొత్తము, ఉంటే వడ్డీతో సహా ఆయనకు యిచ్చివేయబడును.

5) 1890 ఛారిటబుల్ ఎండోమెంట్స్ చట్టము 2–వ సెక్షన్ నిర్వహించిన ప్రకారము, నికర లాభములో 7 1/2 సాముదాయక ప్రయోజన నిధికి జమకట్టవలెను.

6) ఇంకా యేమైనా మిగిలి ఉన్నట్లయితే దానిని క్షేమనిధికి చేర్చవలెను.

## 43. క్షేమనిధి :

1) క్షేమనిధి సంఘము మొత్తమునకు చెందవలసియున్నది. అది విభాజ్యముకాదు. ఏ సభ్యునకూ అందులో వాటా ఉండదు.

2) క్షేమనిధి ఆం.ప్ర.స.సం. చట్టము 7 (1964) సెక్షన్ 46లో ఉదహరింపబడిన ఒకటి రెండు పద్దతులలోతప్ప యితరత్రా పెట్టుబడి పెట్టకూడదు. అయితే, సంఘము రిజిస్ట్రారు వారి అనుమతితో కొంత గాని, పూర్తిగాకాని సంఘ వ్యాపారములో వాడుకొనవచ్చు.

3) సంఘము ఎత్తివేసినప్పుడు, క్షేమనిధిని, బైలాల ప్రకారము యేర్పర్చబడిన ఇతర

నిధులను లిక్విడేటరు, సంఘముయొక్క బాకీలను ఈ క్రింది విధముగా తీర్చివేయుటకు వినియోగించవలెను.

ఎ) సంఘము తీర్చవలసిన అప్పులు ;

బి) చెల్లింపబడిన వాటాధనము ;

సి) సంఘ వాటాధనముపై, సంఘమును ఎత్తివేయునాటికి, ఇవ్వతేలిన డివిడెండును సభ్యులు కోరినప్పుడు ఇవ్వవలెను.

4) ఈ బైలా (3)వ, క్లాజులో చెప్పబడిన ప్రకారము బాకీలు ఇచ్చివేసిన తరువాత మిగిలిన మొత్తమును యీ క్రింది షరతులకు లోబడి వినియోగించవలెను.

ఎ) సంఘ మిగులు మొత్తములనుండి లిక్విడేటరు ధర్మాదాయమును దేనినైనా యేర్పాటు చేయుటకు అధికారమున్నది. ఆ విధముగా ఎత్తివేయబడిన సంఘముయొక్క ఆనాటి మహాజనసభ సూచించిన ప్రజాహితమునకు, రిజిస్ట్రారు ఆమోదించిన ప్రాప్తికి లిక్విడేటరు వినియోగించవచ్చు. లిక్విడేటరు తాను స్వబుద్ధితోగాని, మహాజనసభమేరకుగాని ధర్మకర్తనెవరినైనా నియమించవచ్చు, ఆయన రిజిస్ట్రారు, దఫదఫాల సూచించు పద్ధతిలో దస్తావేజును వ్రాసిఇవ్వవలెను. ఈ విధముగా యేర్పాటైన దర్మాదాయము న్యాయశాస్త్ర సమ్మతముగా, అప్పుడు అమలులోనున్న ప్రజా ధర్మాదాయ ట్రస్టు నిధులననుసరించి పాలింపబడవలెను.

బి) అటువంటి నిధిని దేనినీ లిక్విడేటరు యేర్పాటు చేయనప్పుడు; రిజిస్ట్రారు అంతవరకు కార్యకలాపములు నిర్వహించుచు వచ్చిన ఆ ప్రాంతీయ కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకులో, అటువంటి ఉద్దేశ్యములుకల సంఘము మరొకటి ఆ ప్రాంతములో యేర్పడువరకు, డిపాజిటు చేసిగాని, మరొక పద్ధతిలోగాని యుండవచ్చు. అటువంటి సంఘము వేరొకటి యేర్పడినప్పుడు యీ మిగులు మొత్తమును ఆ సంఘక్షేమనిధి తాలూకు జమ వ్రాయవలెను అటువంటి సంఘము ఆ ప్రాంతములో యేర్పడు అవకాశము అప్పటిలో లేనట్టు రిజిస్ట్రారు భావించినయడల ఆ ప్రాంతములో పనిచేయు కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు పారుబాకీల నిధికి దానిని చేర్చవలెను.

## 44. సభ్యునికి బదులుగా మరొకరు ఓటు చేయరాదు :

మహాజనసభ సమావేశములో కాని, పాలకవర్గ సమావేశములో కాని సభ్యునికి బదులుగా మరొకరు ఓటు చేయరాదు.

## 45. సహకార సంఘాల చట్టం, నిబంధనలు, బైలాలు అందుబాటులో ఉంచాలి

సంఘములు ఆం.ప్ర.స.సంఘముల చట్టము (1964), చట్ట నిబంధనలు, సంఘ బైలాలు, గడచిన సంవత్సరము తాలూకు ఆడిట్ అయిన ఆస్తిఅప్పుల పట్టిక, లాభనష్టములఖాతా, పాలకవర్గ సభ్యుల పట్టిక సంఘ సభ్యులు ఉచితముగా తనిఖీకి సముచిత వేళలో, సంఘ ప్రధాన కార్యాలయములో అందుబాటులో నుంచవలెను. సభ్యులెవరైనా తమకు సంబంధించిన వివరములుగల అక్కౌంట్లను, రికార్డులను తనిఖీ చేయదలచిన యడల, సదరు సభ్యులను సంఘము అనుమతించవలెను.

## 46. సంఘ ఆవరణను సంఘేతర కార్యక్రమాలకు వినియోగించరాదు :

సంఘమునకు సంబంధించిన కార్యకలాపములకు మరే యితర సంఘ వ్యవహారములకు తప్ప, మరే యితర కార్యక్రమములకు సంఘము తాను సంఘ కార్యాలయ ఆవరణను వాడుకొనకూడదు; ఇతరులు వాడుకొనుటకు అనుమతించకూడదు.

## 47. వివాదములు - పరిష్కారము :

సభ్యునకు లేదా వెనకటి సభ్యునకు లేదా వారిద్వారా వాదించు వ్యక్తులకు పాలకవర్గమునకు వివాదమేర్పడిన యడల యే వ్యక్తి అయినా రిజిస్ట్రారుకు వ్రాతమూలకముగా పరిష్కారమునకు తెలియచేయవచ్చు. అదేవిధముగా, సంఘమునకు లేదా వెనకటి సభ్యునకు, లేదా సభ్యుని లేక వెనకటి సభ్యునిద్వారా క్లెయిముచేయు వేరొక సభ్యునకు వివాదమేర్పడిన యడల కక్షిదారులలో ఎవరైనా వ్రాతమూలకముగ, ఆ వివాదము పరిష్కారమునకు రిజిస్ట్రారుకు తెలుపవచ్చు. అట్టి వివాదము తమకు అందిన పిమ్మట దానిని తాము స్వయముగా పరిష్కరించుటకు, లేదా తనచే నియమితులైన వేరొక పరిష్కర్తకు, లేదా పరిష్కర్తల మండలికి పంపుటకు రిజిస్ట్రారు అధికారము కలిగియుండును, ఆ మండలిలో ఒకరు తమచే నియమింపబడినవారు, మిగతా యిరువురిలోను కక్షిదారులచే చెరి ఒకరు నియమింపబడుదురు.

ఎ) జిల్లాకలెక్టరుకు, రిజిస్ట్రారుద్వారా దరఖాస్తు పెట్టుకొనుచు పరిష్కారములో పరిష్కర్త యిచ్చిన నిర్ణయము మేరకు వసూలు కావలసిన మొత్తమును భూమిశిస్తు వసూలుచేయు పద్ధతిలో వసూలు చేసి పెట్టవలసినదిగా కోరవచ్చు.

బి) పరిష్కర్త యిచ్చిన నిర్ణయములకు లోనైన ప్రాంతము అధికారి విస్తీర్ణముగాకల సిటిసివిల్ కోర్టుకు పరిష్కర్త నిర్ణయమును పంపి దానిని కోరు డిక్రీగా అమలుపరచవలసినదిగా కోరవచ్చు.

సి) ఆం.ప్ర.స.సం.చట్టము 7 (1964) ప్రకారము జిల్లా రిజిస్ట్రారుకు పంపవచ్చు.

## 48. దొంగిలింపబడిన లేదా కనబడకుండా పోయిన ఆస్తులను రద్దుచేయుట :

సంఘ ఆస్తులేమైన తస్కరింపబడినా లేక పోయియుండి తిరిగి అవి దొరుకుటకు అసాధ్యమైన యెడల మహాజనసభ అట్టి వస్తువుల విలువను రద్దు చేయవలెను.

**గమనిక :** ఈ బైలాలో స్పష్టీకరింపబడని వివిధ విషయములలో నిర్ణయములు తీసుకొనుటకు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం, 1964 మరియు నిబంధనలననుసరించి తగు నిర్ణయాలు తీసుకొనుటకు పాలకవర్గమునకు అధికారమున్నది.